నేడు సమావేశం

చేర్యాల, అక్టోబర్ 17 : పట్టణంలోని వాసవి గార్డెన్‌లో శుక్రవారం చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఉద్యమ కార్యాచరణ సమావేశం ఏర్పాటు చేసినట్లు మాజీ ఎంపీపీ డా.పరమేశ్వర్ తెలిపారు.గురువారం ఆయన మాట్లాడుతూ చేర్యాల పట్టణంతోపాటు చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని అన్ని గ్రామాలకు చెందిన రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, నాయకులు, అభిమానులు సమావేశానికి హాజరు కావాలని కోరారు.మధ్యాహ్నం రెండు గంటలకు ఉద్యమ కార్యాచరణ సమావేశం ప్రారంభమవుతుందన్నారు.

కొమురవెల్లి మల్లన్న దర్శనానికి రావాలి

చేర్యాల, అక్టోబర్ 17 : టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను గాంధీభవన్‌లో గురువారం టీపీసీసీ అధికార ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీ పీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేసి కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శనానికి రావాలని కోరినట్లు మొగుళ్ల తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

మర్కూక్,అక్టోబర్17: మర్కూక్ మండలం నర్సన్నపేట గ్రామానికి చెందిన ఎంబరి బాల్‌నర్సయ్యరోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎఫ్ డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.35000 ఆర్థికసాయం అందజేశారు. పాండుగౌడ్, రామచంద్రం, బాల్‌రెడ్డి,మాజీ సర్పంచ్ మాధవీరాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నరేందర్ పాల్గొన్నారు.

కిష్టంపేట వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

కొమురవెల్లి, అక్టోబర్ 17 :మండలంలోని కిష్టంపేట-రంగసార్ గ్రామాల మధ్యలో వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కిష్టంపేటలో మాదాసు యాదగిరి అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తిరెడ్డి హాజరై మాట్లాడారు. కిష్టంపేటకు చెందిన రైతుల భూములు వాగు అవతల వైపు ఉండటంతో వాగు ప్రవహం వచ్చినప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరుచేయాలన్నారు. అనంతరం గ్రామశాఖ కార్యదర్శిగా ఎలికట్టే కనకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు బి.కృష్ణారెడ్డి, తాడూరు రవీందర్, పేర్ల రాములు, రాజు, పోశయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

ఐకేపీ సెంటర్‌ను రద్దు చేయాలి

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్17: అర్జున్‌పల్ల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో కొన్నేండ్లుగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రద్దు చేసి పీఏసీఎస్(సొసైటీ)ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ రైతులు గురువారం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు మాట్లాడుతూ ఐకేపీ సెంటర్ వల్ల రైతులకు అన్యాయం జరుగుతుందని, సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతకు ముందు కలెక్టర్‌కు రైతులు వినతి పత్రాన్ని అందజేశారు.

అలయ్ బలయ్ విజయవంతం చేయాలి

బెజ్జంకి, అక్టోబర్ 17: తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి సాయిరామ్ గార్డెన్‌లో ఈనెల 20 తేదీన నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సత్యార్జున గార్డెన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హాజరవుతారన్నారు నాయకులు లక్ష్మణ్, తిరుపతి, శ్రీనివాస్‌గుప్తా, రాజయ్య, రమేశ్, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రావు, మల్లేశం, శ్రీనివాస్‌యాదవ్, లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి, బాలనర్సు, నరేశ్, స్వామి, రాజు, రాములు, మోహన్, తిరుపతి, దుర్గ సుదర్శన్, శివకృష్ణ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

దీపాయంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి



దుబ్బాక మార్కెట్‌యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కైలాష్

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

కార్యకర్త కుటుంబానికి రూ.2లక్షల బీమా

సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలంలోని తిర్మాలాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త యాకటి కిష్టయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బీఆర్ఎస్‌లో సభ్యత్వం కలిగి ఉండడంతో కిష్టయ్య కుటుంబానికి గురువారం అయన స్వగ్రామమైన తిర్మాలాపూర్‌లో రూ.2లక్షల బీమా చెక్కును దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. అధికారంలో లేమని కార్యకర్తలు నిరుత్సాహం చెందవద్దన్నారు.అనంతరం అదే గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు, డీలర్ సత్తయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రహీమొద్దిన్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్, మాజీ సర్పంచ్ సర్పుగారి యాదవరెడ్డి ఉన్నారు.

దుబ్బాక మార్కెట్‌యార్డులో..

దుబ్బాక,అక్టోబర్17: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నే వనితాభూంరెడ్డి సూచించారు. దుబ్బాక మార్కెట్‌యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి సూచన మేరకు దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. పీఏసీఎస్ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, మాజీ జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, రాజమౌళి, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషిచేయాలి

కన్గల్‌లో బాధిత కుటుంబానికి సీఎం ఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

తొగుట అక్టోబర్ 17: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కాన్గల్‌లో ప్రాథమికోన్నత పాఠశాలలో మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో విద్యార్థులకు క్రీడాదుస్తులు, మండల పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన వైకుంఠ రథం, ఫ్రీజర్,పెద్దమాసాన్‌పల్లి పాఠశాలలో బీఆర్ఎస్ యువ నాయకుడు పన్యాల ప్రవీణ్‌రెడ్డి సహకారంతో విద్యార్థులకు క్రీడా దుస్తులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం పలువురికి సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి,సొసైటీ చైర్మన్ దోమల కొమురయ్య,నాయకులు వేల్పుల స్వామి,కంది రాంరెడ్డి, సుతారి రమేశ్,కొమ్ము శరత్,చంద్రారెడ్డి,పబ్బతి శ్రీనివాస్‌రెడ్డి,మంగ నర్సింహులు,యాదగిరి అల్వాల రాజిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి,బోయిని శ్రీనివాస్, మాదాసు అరుణ్ కుమార్,లక్ష్మారెడ్డి, తగరం అశోక్,పులిరాజు, గంగనిగల్ల బాలరాజు, రమేశ్, అనిల్,శ్రీధర్, గురువారెడ్డి, బైరగౌడ్, రాములు, పిట్ల వెంకటయ్య, రాంబాబు, కుమార్,కరుణాకర్, నర్సింహులు,నరేందర్‌గౌడ్, సుభాష్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం పై ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడికందులలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన యువ రైతు గోరెటి గురువారెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. గురువారెడ్డి కుటుంబానికి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ ఎస్ఈ చంద్రమోహన్‌కు ఫోన్‌లో ఆదేశించారు. కన్గల్‌లో ఇటీవల మరణించిన ముడికె యాదయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

స్వీట్లు పంచుకున్న బీఆర్ఎస్ నాయకులు

కడవేర్గు వంతెన నిర్మాణ ప్రదేశంలో స్వీట్లు పంచుకుంటున్న నాయకులు

చేర్యాల, అక్టోబర్ 17 : మండలంలోని కడవేర్గు సమీపంలో వంతెన నిర్మాణ ప్రదేశాన్ని గురువారం బీఆర్ఎస్ నాయకులు సందర్శించారు.ఈ సందర్భంగా పనులు ప్రారంభం కావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నాయకులు, కార్యకర్తలు సంతో షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. మాజీ ఎంపీపీ పుల్లంపల్లి కరుణాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, మాజీ వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్‌రెడ్డి,సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పెడుతల ఎల్లారెడ్డి, కడవేర్గు మాజీ ఎంపీటీసీలు గదరాజు యాదగిరి,గూడూరు బాలరాజు, బీఆర్ఎస్ యూత్ ఇన్‌చార్జి శివగారి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు కరుణాకర్, గర్నెపల్లి చంద్రం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుల్లయ్య మరణం బాధాకరం

వెంకట్రావుపేటలో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, అక్టోబర్ 17: మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన పుల్లయ్య మరణం బాధాకరమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ సిద్దిపేట ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం పుల్లయ్య మరణించాడు వెంకట్రావుపేటలో ఆయన మృత దేహానికి నివాళులర్పించి రూ.3 వేల ఆర్థిక సహాయంఅందించారు.పరామర్శించిన వారిలో పార్టీ గ్రామ అధ్యక్షులు పులిగారి శివయ్య, నాయకులు పిట్ల వెంకటయ్య, బండారు స్వామిగౌడ్,సూతారి రాములు, ఈదుగాళ్ల పరశురాములు,లక్ష్మణ్,ఎర్రోళ్ల చంద్రం,కల్లెపు నరేశ్,పులిగారి స్వామి, రాంబాబు,స్వామి,శ్రీనివాస్, మహ్మద్ జహంగీర్, సయ్యద్ అజాం,యాదగిరి ఉన్నారు.

అండగా నిలిచిన స్నేహితులు

పుల్లనోల్ల పుల్లయ్య అకాల మరణం పట్ల టెన్త్ స్నేహితులు విచారం వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.4 వేల ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.స్నేహితులు సందీప్, రాజు, నర్సింహులు, నాగరాజు,అనిల్,సంపత్, రమేశ్, సిరాజ్, జహంగీర్, స్వామి,నవీన్, స్వామి, మన్నేస్వామి,బాలచంద్రం ఉన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటును విస్మరించిన కాంగ్రెస్

మాట్లాడుతున్న పట్టణ కార్యదర్శి నాగరాజు

చేర్యాల, అక్టోబర్ 17 : అధికారంలోకి రాకముందు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు గురించి నోరెత్తిన కాంగ్రెస్ గద్దెనెక్కగానే డివిజన్ అంశాన్ని విస్మరించిందని సీపీఎం పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు ఆరోపించారు.గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చేర్యాల,కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలల్లోని 53 గ్రామాల ప్రజలు చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నా కాంగ్రెస్ సర్కారు మాట ఇచ్చి ఇప్పుడు పట్టించుకోవడం లేదన్నారు.రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో పాటు 2026లో జరిగే అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో చేర్యాల నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు సీపీఎం ఉద్యమిస్తుందన్నారు.అనంతరం ఆముదాల రంజిత్‌రెడ్డిని సీపీఎం కార్యదర్శిగా ఎన్నుకున్నారు.సమావేశంలో సత్య నారాయణ, ఇప్పకాయల రాములు, ఆముదాల నర్సిరెడ్డి, శోభ, ముస్త్యాల ప్రభాకర్, పరశురాములు,కనకమ్మ, మల్లయ్య, కొంగరి శ్రీధర్ పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్య సంఘాల నేతలు

సిద్దిపేట,అక్టోబర్17: మూడేండ్ల నుంచి ప్రైవేట్, డిగ్రీ, పీజీ కళాశాలలకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్య సంఘాల జిల్లా నాయకులు సూర్య ప్రకాశ్, శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లించాలని కోరుతూ సిద్దిపేటలో అన్ని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో బంద్ కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్య సంఘాల నాయకులు మాట్లాడుతూ మూడేండ్ల నుంచి నాలుగు కోట్ల వరకు ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సి ఉన్నదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బకాయిలకు సంబంధించిన టోకెన్స్ ఇచ్చినా ట్రెజరీ నుంచి డబ్బులు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యాజమాన్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హరీశ్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట, అక్టోబర్ 17: ఎమ్మెల్యే హరీశ్‌రావు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ నాయకులు సామల్ల సాయి ప్రేమ్, పుల్లూరు నరేశ్ అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఇందిరమ్మ కమిటీల విషయంలో అనవసరంగా రాజకీయం చేయవద్దని హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు త్వరగా అందించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే సంక్షేమ పథకాలు అందించాల న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే కౌన్సిలర్ చైర్మన్‌గా ఇందిరమ్మ కమిటీలు ఉంటాయని మార్గదర్శకాలు ఇచ్చిందన్నారు. నాయకులు చాంద్, మజార్ పాల్గొన్నారు.

మూల మలుపుల వద్ద చెట్ల తొలిగింపు

దాతర్‌పల్లి గ్రామ సమీపంలో జేసీబీ సాయంతో చెట్లను తొలిగిస్తున్న దృశ్యం

గజ్వేల్, అక్టోబర్ 17: మండల పరిధిలోని అక్కారం, దాతర్‌పల్లి నుంచి రిమ్మనగూడ రాజీవ్ రహదారి వరకు మూల మలుపుల వద్ద ఉన్న పిచ్చిమొక్కలను దాతర్‌పల్లికి చెందిన బీజేపీ నాయకులు బారు అరవింద్, రాజు, సాయికిరణ్ ప్రత్యేక చొరవ తీసుకొని జేసీబీ సాయంతో గురువారం తొలిగించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలతో వాహనదారులకు కలుగుతున్న ఇబ్బందులను గుర్తించి వాటిని తొలిగించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు వారిని అభినందించారు.

పెండింగ్ బిల్లులకు నిధులు విడుదల చేయాలి

సిద్దిపేట, అక్టోబర్ 17: ప్రభుత్వ ఉద్యోగులకు బకాయి పడిన నాలుగు డీఏలకు, పెండింగ్ బిల్లులకు నిధులు విడుదల చేయాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, కోమండ్ల విక్రమ్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశం సిద్దిపేటలోని ఎన్జీవోస్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా 10 తీర్మానాలను టీఎన్జీవోలు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లడానికి ఉద్యోగులంతా కష్టపడి పని చేస్తున్నారన్నారు. భారతదేశంలోనే సిద్దిపేట జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలిపారన్నారు. టీఎన్జీవో జిల్లా సహా అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, కోశాధికారి అహ్మద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీటీ రోడ్లు మంజూరు చేయాలి

వంగపల్లిలో సీపీఎం జెండాను ఎగురవేస్తున్న రాళ్లబండి శశిధర్

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్17: మద్దూరు మండలంలోని వంగపల్లి నుంచి వల్లంపట్ల, ఉప్పరోనిగడ్డ గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాళ్లబండి శశిధర్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ధర్మారం, వంగపల్లి గ్రామాల్లో సీపీఎం ఆధ్వర్యంలో గ్రామ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మారం నుంచి రేబర్తి వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలన్నారు. బీటీ రోడ్డు లేక మట్టి రోడ్లతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలు తిరిగే రోడ్లను వదిలిపెట్టి జన సంచారం లేని లద్నూర్-వంగపల్లి గ్రామాల మధ్య బీటీ రోడ్డు మంజూరు చేయడం శోచనీయమన్నారు. జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, నాయకులు గుడ్ల రమేశ్, కింగర్ల సత్తయ్య, రాజన్న, శ్రీను, ఐలయ్య, జక్కుల ఎల్లయ్య, కొండూరి లక్ష్మణ్, బియ్య రాజయ్య, కనకారెడ్డి, ఐలయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన బీఆర్ఎస్వీ సమావేశం



తెలంగాణ భవన్‌లో విద్యార్థి విభాగం సామాగ్రి అందుకుంటున్న పర్వతాలుయాదవ్, విజయ్‌రావు తదితరులు

చేర్యాల, అక్టోబర్ 17 : తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర సమావేశం విద్యార్థినాయకుల్లో స్ఫూర్తి నింపిందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి చేర్యాల, కొమురవెల్లి తదితర మండలాలకు చెందిన విద్యార్థి నాయకులు గురువారం ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు.ఈ సందర్భంగా కేటీఆర్ పిలుపు మేరకు చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మార్గదర్శకత్వంలో బీఆర్ఎస్వీని మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.సమావేశానికి తరలిన వారిలో బీఆర్ఎస్వీ నాయకులు ఏర్పుల మహేశ్, తాండ్ర సాగర్‌తో వివిధ గ్రామాల విద్యార్థి నాయకులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఆకునూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం

చేర్యాల, అక్టోబర్ 17 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాశులు కాంటా కాక రైతుల తంటాలు అనే కథనం నమస్తే తెలంగాణ దిన పత్రికలో ఇటీవల ప్రచురితం కావడంతో సంబంధిత శాఖ అధికారులు స్పందించారు. వివిధ గ్రామాల్లో కేంద్రాలు ప్రారంభించడంతో పాటు వెంటనే కొనుగోలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. గురువారం మండలంలోని ఆకునూరులో ఐకేపీ ఆధ్వర్యంలో స్వయం కృషి వీవో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం ప్రకాశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని, గ్రామాల్లో ప్రారంభించే కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.దళారులను ఆశ్రయించడం వల్ల ఆర్థికంగా రైతులు నష్టపోతారని, కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం మద్దతు ధర లభిస్తుందన్నారు. ఐకేపీ సీపీ దేవయ్య, వీవో అధ్యక్షురాలు రణం సుజాత, తోళ్ల రాజేశ్వరి, కడ్తూరి లక్ష్మి, వెలుగల లక్ష్మి, సీఏలు కవిత, తేజ, భవాని, సూర్యకళ, కరుణాకర్ పాల్గొన్నారు.

మర్పడగ క్షేత్రంలో శరత్ పౌర్ణమి వేడుకలు

పట్టు వస్త్రాల ప్రత్యేక అలంకరణలో మర్పడగ విజయదుర్గా అమ్మవారు

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 17 : కొండపాక మండలం మర్పడగ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జునస్వామి క్షేత్రంలో గురువారం శరత్ పౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజతో ప్రారంభం కాగా అమ్మవారిని పట్టు వస్త్రాలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. సంతాన మల్లికార్జునస్వామికి విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీదేవి నవావరణ హవనం, తొమ్మిది ఆవరణలకు ఒక్కో ఆవరణలో తొమ్మిది రకాల హవన ద్రవ్యాలను ఆహుతులుగా సమర్పించి తొమ్మిది లఘుపూర్ణాహుతులు నిర్వహించడంతో పాటు భక్తుల జయధ్వానాల మధ్య మహా పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం సామూహిక లలితా సహస్రనామ పారాయణం చేయడంతో పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. క్షేత్ర నిర్వహణ కమిటీ సభ్యులు గట్టు విఠల్, మర్యాల రవీందర్, తిరుపతిరెడ్డి, నర్సింహారెడ్డి, దేవసాని మల్లేశం, చీకోటి మల్లికార్జున్, రాజేంద్రప్రసాద్, అయితా బాలరాజేశం పాల్గొన్నారు.

కరువు భత్యాన్ని విడుదల చేయాలి

మిరుదొడ్డిలో ఉపాధ్యాయులకు సభ్యత్వ నమోదు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న శ్రీధర్

మిరుదొడ్డి, అక్టోబర్ 17 : ఉద్యోగులకు చెల్లించాల్సిన కరువు భత్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ అన్నారు. గురువారం మిరుదొడ్డి, కాసులాబాద్, అందె గ్రామాల్లో ఎస్టీయూ ఉపాధ్యాయశాఖ సభ్యత్వ సమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. స్థానికత ఆధారంగా ఉద్యోగులకు అవకాశం కల్పించాలన్నారు. టీచర్లు సంపత్ కుమార్, బాల్ నర్సయ్య, వెంకటేశ్వర్లు, యాదగిరి పాల్గొన్నారు.

వాడవాడలా వాల్మీకి జయంతి

సిద్దిపేట కలెక్టరేట్: వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీపీ అనురాధ

సిద్దిపేట: మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి జయంతిలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ తదితరులు

హుస్నాబాద్‌టౌన్: మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న



చేర్యాలలో వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సిద్దిపేట కలెక్టరేట్: వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి